# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం | 16 | మార్చి | 2025 | పేజీలు: 4


ఆదిలాబాద్ ఎస్పీని సత్కరించిన

## ఏఐసీసీ నాయకుడు తుల అరుణ్

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 15, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లా ఎస్పీని ఏఐ సీసీ విచార్ విభాగ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ శాలువాతో సత్కారిం చారు. ఆదిలాబాద్ జిల్లాకు ఇటీవలే నూతనంగా

..మిగతా 2లో



# వినియోగదారుడు తన హక్కును తెలుసుకోవాలి

## జిల్లా కలెక్టర్




మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 15 (ప్రజా జ్యోతి): ప్రతి వినియోగదారుడు తనకు గల హక్కులను తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, పౌరసరఫరాల శాఖ అధికారిలతో కలిసి సంబంధిత అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పెట్రోలియం సంస్థలు, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు, మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు, రేషన్డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

..మిగతా 2లో

# జాతీయ ఉగాది పురస్కారం అందుకున్న మోహన్




బెల్లంపల్లి, మార్చి 15(ప్రజాజ్యోతి) బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాల అధ్యాపకులు గజెల్లి మోహన్ జాతీయ ఉగాది పురస్కారం సేవా రత్న అవార్డు అందుకున్నారు. తార ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ తెలంగాణ ఆధ్వర్యంలో మార్చ్ 14న భారతీయ సాంప్రదాయ సంస్కృతిక కళోత్సవంలో భాగంగా జాతీయ ఉగాది పురస్కారాలు సినీ యాక్టర్ సుమన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా సామాజిక సేవలో వివిధ కార్యక్రమాలు చేపట్టినందుకు అవార్డు వరించడం సంతోషంగా ఉందన్నారు.

పైలెట్ ప్రజావాణికి

# ఫిర్యాదుల వెల్లువ



నార్నూర్ మార్చ్ 15(ప్రజా జ్యోతి) ప్రభుత్వం ప్రారంభించిన పైలెట్ ప్రజావాణి బహిరంగ విచారణను శనివారం నార్నూర్ మండల స్థానిక రైతు వేదిక ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ ప్రజావాణికి జెడ్పిసిఓ జితేందర్ రెడ్డి ప్రత్యేక అధికారి గంగాధర్ ఎంపీడీవో జవహర్లాల్ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ ప్రజావాణిపై కిసాన్ మిత్ర అనే స్వచ్ఛంద సంస్థ మారుమూల గ్రామాల్లో

..మిగతా 2లో




## అంగన్వాడీ టీచర్‌పై దాడి

**కడెం, మార్చి 15(ప్రజా జ్యోతి):** కడెం మండలం లింగాపూర్ గ్రామంలో శనివారం రోజు అంగన్వాడి టీచర్ శ్రీలత పై జరిగిన దాడిపై ఏఐటీయూ సీ జిల్లా అధ్యక్షుడు భూక్యా రమేష్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా అయన విలేకరులతో మాట్లాడుతూ అంగన్వాడి టీచర్ శ్రీలత ఉదయం ఇంటి వద్ద నుండి అంగన్వాడి సెంటర్ విధులకు వెళ్తున్న సమయంలో మార్గమధ్యలో అదే గ్రామానికి చెందిన సురేందర్ అతని చెల్లి సరోజ, తల్లి కమల మార్గ మధ్యలో శ్రీలతను అడ్డగించి ఆసభ్యకరంగా తిట్టి, రోడ్డుపైనే కడుపులో తన్ని, శ్రీలతను రోడ్డుపై కింద పడేశారని అన్నాడు . దానితో ఆమె తలకు విపరీతమైన గాయాలు తగిలి , స్పృహ కోల్పోవడం జరిగింది అని, ఒక అంగన్వాడీ టీచర్ కి రక్షణ లే కుండా పోయిందన్నారు. కాబట్టి వెంటనే ఈ సంఘటనకు కారణమైన వారిపై చర్యలు తీసుకోని , కఠినంగా శిక్షించాలని కడెం పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేశామన్నారు.

## పైలెట్ ప్రజావాణికి
# ఫిర్యాదుల వెల్లువ

మొదటి పేజీ తరువాయి...

పర్యటించి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులు ఉన్నా లబ్ధి పొందలేని బాధితులను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. కానీ అనేక గ్రామాల్లో ఈ ప్రజావాణి పై అవగాహన లేకపోవడంతో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనలేదు. ఈ ప్రజావాణిలో గృహజ్యోతి కింద జీరో బిల్లు రావడం లేదని, రుణమాఫీ కాలేదని ఫిర్యాదు చేశారు. అనేక మందికి ఒకే కుటుంబంలో రెండు లక్షలకు పైన రుణం ఉన్న వారికి రుణ మాఫీ కాలేదని అధికారులు సమాధానమిచ్చారు. దాంతో పాటు అనేక మందికి గ్యాస్ సబ్సిడీ రావడం లేదని ఫిర్యాదులు చేశారు. ఈ ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులకు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ ఎస్పిని సత్కరించిన ఏఐసీసీ నాయకుడు తుల అరుణ్

మొదటి పేజీ తరువాయి...

వచ్చిన సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ (ఎ స్పీ) అఖిల్ మహజన్ ని శని వారం ఎస్పీ కార్యాలయం లో ఏఐసీసీ విచార్ విభాగ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ తుల అరుణ్ కు మార్ మర్యాద పూర్వకంగా క లిశారు. మర్యాద పూర్వక భేటీ తదనంతరం జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ని శాలువా తో స త్కరించారు. జిల్లాలో యువత కు, విద్యార్థులకు తులసుభా ష్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా చేస్తు న్న సేవా కార్యక్రమాలను వివరించారు.

## వినియోగదారుడు
# తన హక్కును తెలుసుకోవాలి



మొదటి పేజీ తరువాయి...

స్థిరమైన జీవన విధానానికి న్యాయమైన పరివర్తన / మార్పు అనే అంశంపై ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం 2025 నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆన్లైన్లో వస్తువుల కొనుగోలు చేసినప్పుడు వినియోగదారుడు ఎంపిక చేసుకున్న వస్తువు కాకుండా దెబ్బతిన్నది / వేరేది / మోసపూరితమైన వస్తువులు వచ్చినప్పుడు సంబంధిత ఆన్లైన్ సంస్థ పోర్టల్లో వినియోగదారులు ఫిర్యాదు చేసేందుకు అవకాశం ఉంటుందని, పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయాలని తెలిపారు. బ్యాంకింగ్ రంగంలో ఆయా బ్యాంక్ శాఖలలో ఖాతా కలిగి ఉన్న వినియోగదారులు నగదు లావాదేవీల విషయంలో ఏమైనా సమస్యలు తలెత్తినట్లయితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆన్లైన్ పోర్టల్లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. హోటళ్ళు, రెస్టారెంట్లలో తినేందుకు వెళ్ళినప్పుడు వినియోగదారులకు అందించే ఆహారం నాణ్యతగా లేకపోయినా, ఆహారం తయారీలో సరైన నిత్యావసరాలు వినియోగించకపోయినా, సరైన ఆహారం అందించకపోయినా ఫుడ్ ఇన్స్పెక్టర్కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్య అవసరాల కొరకు ఆసుపత్రికి వెళ్ళినప్పుడు సరైన వైద్య సేవలు అందించకపోయినా, వైద్యులు ఇచ్చిన ప్రిస్క్రిప్షన్ ప్రకారం మందుల షాపులో మందులు ఇవ్వకపోయినా మెడికల్ బోర్డ్ / డ్రగ్ ఇన్స్పెక్టర్కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మార్కెట్లో వివిధ వ్యాపార సంస్థల ద్వారా విక్రయించబడే వస్తువులు / సరుకులపై ముద్రించబడే కాలపరిమితికి సంబంధించి కొనుగోలు సమయంలో వినియోగదారులు పరిశీలించుకోవాలని, కాలపరిమితి ముగిసిన వాటిని విక్రయించినట్లయితే వాటి వలన కలిగే నష్టాలు, తీసుకోవలసిన చర్యలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. నేటి ప్రపంచంలో ప్రతి ఒక్కరు సోషల్ మీడియాలో ఉంటున్నందున వినియోగదారుల హక్కులు, వినియోగదారుల కోర్టు వివరాలతో వీడియోలు చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రకాష్ కలిసి వినియోగదారుల హక్కుల సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వినియోగదారుల హక్కుల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి, ఆత్మీయతకు నిదర్శనం





## బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 15, (ప్రజా జ్యోతి)** పవిత్ర రంజాన్ మాసంలో ఉప వాస దీక్షలో ఉండే ముస్లిం సో దరుల కోసం ఏర్పాటు చేసే ఇ ఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని తె లంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదిలా బాద్ పట్టణంలోని వార్డు నెంబ ర్ 1 క్రాంతి నగర్ కాలనీలో మై నార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో ఆయన పాల్గొన్నారు. ప్ర త్యేక ప్రార్థనల అనంతరం ము స్లిం సోదరులకు రోజా సంద ర్భంగా ఖర్జూర తినిపించి విం దులో పాల్గొన్నారు. అనంతరం పలువురు మత గురువులను సన్మానించి వారి ఆశీర్వాదం తీ సుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ స ర్వమత సారం ఒక్కటేనని, మ నుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఎండలు ఎ క్కువగా ఉన్న నేపథ్యంలో త గు జాగ్రత్తలు పాటిస్తూ రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఆనందోత్సవాల నడుమ జరు పుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఎం డి ఇర్ఫాన్, ఎస్ కె ముబారక్ ( వార్డు నెం బర్ 7 మాజీ కౌన్సిలర్), అట్టు తల్వార్ (ఎం ఐ ఎం సీనియర్ నాయకులు), ఎస్ కె ఫరూక్, ఖయ్యూమ్ రజా, ఎండి అజీ మ్, ఎం డి అజీజ్, మాజీ పట్ట ణ అధ్యక్షుడు ఎండి వాసీము ద్దీన్ , మాజీ కౌన్సిలర్ ఎం డి ముర్తుజా, ఎం డి ఫిరోజ్, డా. మహమ్మద్ ఫాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేంతవరకు ఎమ్మార్పీఎస్ పోరాటం

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ




**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 15,(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ అమలయ్యే వరకు తాము పోరాటం చేస్తూనే ఉంటామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మా దిగ పేర్కొన్నారు.ఆదిలాబాద్ జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాల యం ఎదుట చేపడుతున్న రిలే దీక్షలు గత 4 వ రోజుకు చేరుకున్నాయి.ఎమ్మార్పీఎస్ రిలే నిరసన దీక్షలు కొనసాగు తున్నాయి.ఎస్సీ రిజర్వేషన్ల వ ర్గీకరణ కు చట్టబద్ధత కల్పించ కుండా ఉద్యోగాలు భర్తీ చేస్తు న్న రేవంత్ రెడ్డి మాదిగ నిరు ద్యోగులకు తీరని అన్యాయం చేశారని, సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తామని దాని ప్రకార మే ఉద్యోగాలు నియమిస్తామ ని నిండు శాసనసభలో మాట్లా డిన తన మాటకు తానే విలు వనివ్వలేదని అన్నారు. మాల ల ఒత్తిడి మేరకు గ్రూప్ 1,2,3 హాస్టల్ వెల్ఫేర్ ఉద్యోగాలు భర్తీ చేసి మాదిగ నిరుద్యోగుల కడు పు కొట్టిన రేవంత్ రెడ్డి రాజకీ య మూల్యం చెల్లించుకోక త ప్ప దని హెచ్చరించారు. మాది గ జాతి అండతో ఈ స్థాయికి ఎదిగినని అనేక సందర్భాలలో మాటలు చెబుతూ భ్రమలో పె ట్టే మాటలు మాట్లాడి నేడు అ దే జాతిని పాతాళంలోకి అనగ దొక్కడం దుర్మార్గమైన చర్య అన్నారు. మాదిగల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణ మే బడ్జెట్ అసెంబ్లీ సమావేశా లలో ఎస్సీ వర్గీకరణకు చట్టబ ద్ధత కల్పించి, ఇచ్చే ప్రతి ఉద్యో గాలలో రిజర్వేషన్ల ప్రకారంగా వాటను సమానంగా పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టా లని డిమాండ్ చేశారు. లేని ప క్షంలో పద్మశ్రీ మందకృష్ణ మాది గ నేతృత్వంలో ఎంతటి పోరా టా ల కైనా, త్యాగాలకైనా సిద్ధ మని అన్నారు. ఈ నిరసన దీక్ష లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నా యకులు ఇండ్ల ఎల్లన్న మాది గ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్య క్షులు బొరుకుంట సుభాష్ మా దిగ, జిల్లా కార్యదర్శిలు తరుడి శ్రీను మాదిగ, దర్శనాల పోచ న్న మాదిగ, జిల్లా నాయకులు, దాసరి అశోక్ మాదిగ, భూమ న్న, గంగన్న, ముక్కెర ప్రభాకర్ యాకర్పల్లి పోచన్న రేంజర్ల రవి మంగళరపు అశోక్, పుల్లూరి రవి, సిరికొండ ప్రమోద్, దయా కర్, నేరెళ్ల రవి, తోట గౌతమ్, సుద్దాల రవికాంత్, సాకి పెల్లి రవి, తాంసి, బీంపూర్ మండ లాల నాయకులు పెద్ద ఎత్తున దీక్షలో పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి



### 18 సెల్ ఫోన్ లు, 6 బైక్ లు
### లక్షా వెయ్యి రూపాయల నగదు స్వాధీనం
### 18 మంది పేకాట రాయుళ్లు అరేస్టు

**కడెం,మార్చి 15 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మి ల ఆదేశాల మేరకు కడెం మం డలంలోని కొండుకూర్ గ్రామ శి వారులోని ఓ ఫామ్ హౌస్ లో గల పేకాట స్థావరంపై ఏఎస్పి రాజేష్ మీన, ఆధ్వర్యంలో పో లీసులు దాడులు నిర్వహించా రు. ఈ దాడిలో 18 మంది పేకాట రాయుళ్లను అదుపు లోకి తీసుకున్నారు.ఈ దాడు ల్లో 18 సెల్ ఫోన్స్, ఆరు బైకు లు, 4 మద్యం బాటిల్స్, 101 000 రూపాయల నగదును పో లీసులు స్వాధీనం చేసుకొని 18 మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని పోలీ సులు కేసులు నమోదు చేశా రు. హెూలీ పండుగ రోజు రాత్రి ఎవరు రారని నిర్మల్, మంచి ర్యాల, జగిత్యాల జిల్లాలకు చెందిన పలువురు వ్యాపారు లు, రిటైర్డ్ అధికారులు, దర్జా గా పేకాట ఆడుతున్నారని పో లీసులకు అందిన పక్కా సమా చారం మేరకు పోలీసులు ఈ దాడి చేసినట్లు తెలుస్తోంది. ఎంతటి వారైనా పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కోసు పటేల్ గూడలో హైమాక్స్ లైట్‌లు

### హర్షం వ్యక్తం చేసిన కోసు పటేల్ గూడ గ్రామస్తులు
### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు
### కృతజ్ఞతలు తెలిపిన గ్రామ స్తులు

**సిరికొండ మార్చి 15, (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల లోని సుంకి డి గ్రామపంచాయతీ పరిధిలో ని కోసు పటేల్ గూడ గ్రామం లో హైమాక్స్ లైట్లను శనివారం గ్రామస్తులు ప్రారంభించారు. గ్రామ ప్రజలు తెలుపుతూ బోథ్ నియోజకవర్గం ఎమ్మెల్యే అని ల్ జాదవ్ ఇచ్చిన మాట ప్రకా రం, ఆయన చొరవతో కోసు ప టేల్ గూడ గ్రామంలో ఒకటి హై మాక్స్ లైట్లను ఇచ్చారని తెలి పారు. ఎమ్మెల్యే కు కోసు పటే ల్ గూడ గ్రామప్రజలు తరపున ప్రత్యేక అభినందనలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాదవ్ అనితా రోహి దాస్, గ్రామ పటేల్ కుమరం రా వుజి, దేవరి కుమరం జంగుబా పు, మహజన్ కోరేంగ వాగు, కారోబరి కుమరం కోసెరావ్, గ్రామపెద్దలు కుమరం యాదవ్ రావు, జాదవ్ సాయి కుమార్, పెందుర్ లింబా రావు, చందు, జంగు కటోడ, పెందుర్ సూర్య బాన్, మారుతి లక్ష్మణ్ కేశవ్ రావు, సితారం, శివకుమార్ జనార్దన్, రమేష్, ఇస్రు, ఆనం దరావు, తరుణ్ కుమార్, ఆ త్మారం, మహేష్, భీంరావ్, సు కుమార్, శ్యామ్ రావు, శంకర్, ప్రభు, సాగర్, యువకులు మ హిళలు, తదితరులు పాల్గొ న్నారు.



# అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలి





### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

### తలమడుగు, తాంసి పోలీస్ స్టేషన్ ల పరిశీలన

### రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

### కోర్టు డ్యూటీ విధులను నిరం తరం పర్యవేక్షిస్తుండాలి

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 15, (ప్రజా జ్యోతి)** మహారాష్ట్రతో సరిహద్దుతో ఉన్నందున అసాంఘిక కార్య క లాపాలకు ఎలాంటి ఆస్కారం ఇవ్వకుండా పూర్తిగా రూపు మాపాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. శనివారం తాంసి, తలమడుగు పోలీస్ స్టేషన్ లను సందర్శించి జిల్లా ఎస్పీ సిబ్బందికి తగు సూ చనలు చేశారు. రెండు పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఎలాంటి రో డ్డు ప్రమాదాలు జరగకుండా ప్ర త్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టె స్ట్ లు నిర్వహిస్తూ వాటిని అరికట్టాలని తెలిపారు. పోలీస్ స్టే షన్ కి వచ్చే ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ రిసెప్షన్ సెంటర్ లో ప్రతి ఒక్క ఫిర్యాదుని నమోదు చేసుకొని బాధితులకు సత్వర పరిష్కా రం అందించే దిశగా కృషి చే యాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రతను కలిగి ఉంచుకోవాలని తెలిపా రు. వచ్చే ఫిర్యాదుదారులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చే యాలని తెలిపారు. రెండు పో లీస్ స్టేషన్ ల ఎస్ఐలు జిల్లా ఎస్పీకి పూల మొక్కలు అంద జేసి స్వాగతం పలికారు. అనం తరం పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ లో మొక్కలు నాటారు. కోర్టు డ్యూటీ విధులను ఎస్సై లు నిరంతరం పర్యవేక్షిస్తూ కేసుల లో శిక్షలు పడేవిధంగా కృషి చేయాలని తెలిపారు. నేరస్థులకు శిక్షలు పడినప్పుడే జిల్లాలో జరిగే నేరాల సంఖ్య తగ్గుముఖం పడుతుందని తె లిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డి ఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి, ఆదిలాబాద్ గ్రామీణ సీ ఐ కె ఫణింధర్, ఎస్సైలు ధడక రాధిక, అంజమ్మ, సిబ్బంది త దితరులు పాల్గొన్నారు.



## వృత్తి ఆటో డ్రైవర్, సామాజిక సేవలో అదుర్స్

### పాఠశాలకు వెళ్లే పిల్లలు ఎండలు ముదురుతున్న క్రమంలో ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తపడాలి.

### పాఠశాల పిల్లలకు వాటర్ బాటిల్ పంపిణీ

### ఆయిల్ల వారి సేవా సమితి అధ్యక్షులు ఆయిల్ల.శంకర్

**కాగజ్ నగర్ రూరల్ : మార్చి15( ప్రజా జ్యోతి)** అయిల్లా వారి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ వార్డు మెంబర్, మిత్ర బృందం సభ్యుడు ఆయిల్ల శంకర్ పుట్టినరోజు సందర్భంగా వేసవికాలం ప్రారంభమై అధిక ఉష్ణోగ్రతలతో ఎండ తీవ్రత అధికంగా పెరుగుతున్న నేపథ్యంలో బడికి వెళ్లే పిల్లలు నీటిని ఎక్కువగ త్రాగాలని నీరు సరిగ్గ త్రాగకపోవడం వల్ల ఎక్కువగా చిన్న పిల్లలకు ఎండదెబ్బ తగిలి రిహైడ్రేషన్ తో తీవ్ర అస్వస్థతకు గురయ్యే అవకాశం ఉంటుంది కాబట్టి ఎల్లప్పుడూ పాఠశాలకు వస్తు వెళ్తున్న సమయంలో కూడా పిల్లలు వాటర్ బాటిల్ వెంట ఉంచుకొని నీరు త్రాగాలి అన్న ఆలోచనతో అతని పుట్టిన రోజున కాగజ్ నగర్ మండలం భట్టుపల్లి గ్రామంలోని సిబాపు కాలనీ హరిజనవాడలో ఉన్న ప్రాథమిక పాఠశాల పిల్లలందరికీ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. అంతే కాకుండా అణునిత్యం ప్రజలల్లో ఉంటూ ప్రజా సేవ చేయాలన్న తాపత్రయంతో వృత్తి ఆటో డ్రైవరే అయిన అతని స్వంత ఖర్చులతో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తూ వారి గ్రామంలో ఉన్న స్మశానవాటిక వద్దకు కర్మకాండల నిర్వాహణకు దూర ప్రాంతాల నుంచి వచ్చే పేద వారి కోసం వారి రాకపోకలకు ఇబ్బంది పడే నేపథ్యంలో ప్రతి ఆదివారం రోజున ఉచితంగా వారి రవాణ సౌకర్యాల కోసం తనే ఆటోని నడుపుతూ ఉచితంగా ఏర్పాటు చేస్తున్నాడు మరియు పేద ప్రజలకు రావాల్సిన ప్రభుత్వ పథకాల పట్ల అంగవైకల్యంతో ఇబ్బందులు పడే వారికి తానే దగ్గర ఉండి అర్హులైన వారికి తగు పథకాలు అందించేలా కృషి చేస్తూ తాను పేదరికంలో ఉన్న సామాన్య పెద ప్రజలకు అండగా నిలుస్తున్నాడు అలాగే పేదరికంలో కూడా అతను చేసే సేవలను చూస్తూ గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.




# పది పరీక్షలో 100% ఫలితాలు సాధించాలి





## ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 15, (ప్రజా జ్యోతి)** వచ్చే 10వ తరగతి పరీక్షలలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు,గు రుకుల పాఠశాలల విద్యార్థులు 100% తీర్ణులయ్యేలా ప్రధానో పాధ్యాయులు చర్యలు తీసుకో వాలని ఐటిడిఏ పిఓ కుష్బూ గుప్తా అన్నారు. శనివారం ఉ ట్నూర్ కె బి కాంప్లెక్స్ లోని పీ ఎం ఆర్సి సమావేశం మందిరం లో ఏర్పాటు చేసిన ప్రధానోపా ధ్యాయుల సమావేశంలో ఆమె సమీక్షించారు. విద్యార్థులు పరీ క్షా సాఫీగా రాసేలా చూడాల న్నారు. రాబోయే 20 రోజులు సబ్జెక్టు ఉపాధ్యాయులకు సెల వు ఇవ్వరాదని చెప్పారు. సూ పర్ విజన్ డ్యూటీ క్రమం తప్ప కుండా నిర్వహించాలని, పర్య వేక్షణకు అధికారులు వచ్చే స మయంలో హాజరు లేని వారిపై కఠిన చర్యలు ఉంటాయని తె లిపారు, విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూ చించారు.ప్రధానోపాధ్యాయులను ఎస్ఏ 1, ఎస్సే 2, గ్రాండ్ టె స్ట్, ప్రీ ఫైనల్ పరీక్షల ఆధారం గా ఫలితాలను సమీక్షించారు. డి ఈ గ్రేడ్లలో ఉన్న వారిపై ప్ర త్యేక శ్రద్ధ వహించాలని కోరా రు. ప్రతిరోజు ఇద్దరు సబ్జెక్టు టీ చర్లు సూపర్ విజన్ డ్యూటీ వీ ధుల్లో ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీడీలు రమాదే వి, అంబాజీ, ఆర్ సి ఓ అగస్టీ న్, నాలుగు జిల్లాల ఏ టీ డిఓ లు, ఏసి ఏంలు, జిసిడిలు, క్రీ డాధికారులు తదితరులు పా ల్గొన్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి మృతి

**ఎల్లారెడ్డి మార్చి -15(ప్రజా జ్యోతి )** అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఎల్లారెడ్డి పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన సీత్తరి బాలకృష్ణ 28 అనే వృత్తి రీత్యా స్క్రాఫ్ వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇతనికి నాలుగు పిల్లలు ఉన్నారు. అప్పులు అధికం అవడంతో మనస్థాపం చెంది శనివారం రామలింగం బావి ప్రాంతంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై మహేష్ తెలిపారు.

